# మళ్లీ బీఆర్‌ఎస్‌దే అధికారం

- అభివృద్ధి, సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష
- అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ పథకాలతో లబ్ధి..
- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా..
- మరోసారి ఆదరించి ఆశీర్వదించండి
- బీఆర్‌ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్



ప్రచారంలో మాట్లాడుతున్న ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్

టేకులపల్లి, నవంబర్ 27: తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, పదేళ్లుగా చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే శ్రీరామ రక్షగా గెలిపిస్తాయని పార్టీ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అన్నారు. సోమవారం టేకులపల్లి మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్రాస్‌తండా, కొండంగలబోడ, బిల్లుతండా, చింతలంక, శంభునిగూడెం, చంద్రుతండా, కొత్తంతండా (జీ), గొల్లపల్లి గ్రామాల్లో సర్పంచులు మాలోత్ రాజేందర్, ఆజ్మీరా గలక ఆధ్వర్యంలో మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు జోడెడ్లు వలే సాగుతున్నాయని, అవి కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో రైతులకు రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు ఇచ్చిన ఏకైక



బ్యాలెట్‌పై గుర్తును చూపుతున్న హరిప్రియా నాయక్

ప్రభుత్వం బీఆర్‌ఎస్ అక్కటే అన్నారు. రాష్ట్రంలో ప్రతిపల్లె అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఇల్లెందు నియోజకవరాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందుంచానని, తండాలు, గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్లు వేయించానని గుర్తు చేశారు. అలాగే చెక్‌డ్యాంలు నిర్మించి, ఇంటింటికీ తాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు పునర్నిర్మించి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తానని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్, రైతు బంధు రూ.16వేలు, ఆసరా పింఛన్లు రూ.5016, దివ్యాంగులకు రూ. 6016 ఇవ్వనున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్న వారికి సన్న బియ్యం, ప్రతి కుటుంబానికి రూ.5లక్షల కేసీఆర్ బీమా అందిస్తారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ఆడబిడ్డగా తనను ఆశీర్వదించి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రాధ, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్, బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, ధరావత్ బాలాజీ, ఇస్లావత్ బాలునాయక్, దళపతి శ్రీనివాసరాజు, జాలది అప్పారావు, భూక్యా బాలకృష్ణ, భూక్యా రమేశ్, భూక్యా పాపానాయక్, స్థానిక సర్పంచులు మాలోత్ రాజేందర్, ఆజ్మీరా గలక, మాలోత్ సురేందర్, ఈసల ఉపేందర్‌బాబు, బానోత్ అలియనాయక్, ఆమెడ రేణుక, ఉండేటి బసవయ్య, చేతుల భద్రయ్య, మాలోత్ పూల్‌సింగ్, బర్మావత్ శివకృష్ణ, భూక్యా రాజా, గుగులోత్ కృష్ణ, బానోత్ రవికుమార్, భూక్యా రమేశ్, ఆమెడ నాగభూషణం, ఆంతోటి రాకేశ్, కాలే అభినయ్, కుమ్మరి కిరణ్, లావుడ్యా హనుమంతు, సురేశ్, బోడ రమేశ్, నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో హరిప్రియ, వరప్రసాద్

## కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

టేకులపల్లి, నవంబర్ 27: బీఆర్‌ఎస్ జెండా పేద ప్రజలకు అండా అని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 40 కుటుంబాలు ఇల్లెందు బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ సమక్షంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. బిల్లుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల నుంచి కాంగ్రెస్‌కు చెందిన 20కుటుంబాలు, సుక్కలబోడు గ్రామానికి చెందిన 20కుటుంబాలు చేరాయి. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరిప్రియ మాట్లాడుతూ గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూపి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం సైనికుల పని చేయాలని కోరారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో శంభునిగూడెం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు, బోడు గ్రామ పంచాయతీ బోడుకొత్తగూడెం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రాధ, బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి బోడ బాలునాయక్, నాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, ధారావత్ బాలాజీ, ఇస్లావత్ బాలునాయక్, దళపతి శ్రీనివాసరాజు, జాలది అప్పారావు, భూక్యా బాలకృష్ణ, భూక్యా రమేశ్, భూక్యా పాపానాయక్, పార్టీలో చేరిన వారు బానోత్ రవి, లింగయ్య, జాగ్యా,హరి. తేజ్యా, గుగులోత్ నవీన్, బానోత్ లాలు, బానోత్ కిషన్ పాల్గొన్నారు.

# ప్రజాసేవే నాకు అలవాటు

### ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు

చుంచుపల్లి, నవంబర్ 27 : చిన్నప్పటి నుంచి ప్రజలకు సేవ చేయడమే తనకు అలవాటు అని, పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉండి వారి బాగోగులు చూడడం నా బాధ్యత అని కొత్తగూడెం బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొత్తగూడెం పరిధిలోని నందాతండా, కొత్తగూడెం మార్కెట్, ఎదురుగడ్డ, శ్రీనగర్, అశోక్‌నగర్, గడియకట్ట ఏరియా, బొడ్డురాయి సెంటర్, ముదిరాజ్ బజార్ సెంటర్, చాకలిబజార్ సెంటర్, గౌండ్లబజార్ సెంటర్, హరిజనకాలనీ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. నా గమ్యం గూడెం అని, నా గమనం గూడెం ప్రజలు అని అన్నారు. అభివృద్ధి నా ఏకైక లక్ష్యమన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి తాను చేసిన కృషిని చూసి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, మంత్రిగా కూడా పని చేశానని అన్నారు. ఈసారి కూడా ప్రజలు తనవైపే ఉన్నారని, వలసవాదులను మోసపూరితపు మాటలతో వస్తున్న వారిని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు



ప్రచారంలో మాట్లాడుతున్న వనమా వెంకటేశ్వరరావు

తనకు దేవుళ్లని, సంక్షేమం ఆర్థిక స్వాలంబన కోసం అనునిత్యం కృషిచేస్తూనే ఉంటానన్నారు. నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే ఏకైక ధ్యేయమన్నారు. కొత్తగూడెంతోపాటు పాల్వంచ పట్టణాలు మండలాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలు అన్ని నిలిచిపోతాయని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ఒక్క బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమనానరు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆరే

### మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్



మాట్లాడుతున్న మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్

టేకులపల్లి, నవంబర్ 27: తెలంగాణలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకలే బీఆర్‌ఎస్‌ను మరోమారు ప్రజలు గెలిపిస్తారని, మూడోసారి సీఎంగా కేసీఆర్ ఉంటారని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. సోమవారం టేకులపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు, ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని, ప్రతి పక్షపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. తెలంగాణలో ప్రతి పల్లె అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇల్లెందు నియోజక వర్గం అభివృద్ధి సంక్షేమంలో సీఎం సహకారంతో బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ అనేక బీటీ, సీసీ రోడ్లను నిర్మించిందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్టుగా గ్యాస్ సిలిండర్‌ను రూ.400, రైతు బంధు, పింఛన్‌ను పెంచుతామన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా హరిప్రియ, రాష్ట్రంలో ముచ్చటగా మూడోవ సారి సీఎం కేసీఆర్‌ని దీవించాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి బానోత్ వెంకట ప్రవీణ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, నాయకులు రామచంద్రనాయక్, వాస్‌నాయక్, దేవిలాల్‌నాయక్, కోట్యానాయక్, బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, శ్రీనివాసరాజు, భూక్యా లాల్‌నాయక్, ఉపేందర్‌బాబు, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు నిలిపిన కాంగ్రెస్‌ను ఓడించండి

భద్రాచలం, నవంబర్ 27 : రైతుబంధు డబ్బులు రైతులకు పడకుండా అడ్డుపడిన కాంగ్రెస్‌ను ఓడించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారులతోపాటు పలు కాలనీల్లో ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండోవిడత రైతుబంధు సొమ్మును మంగళవారం రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్న సమయంలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడంతో రైతుబంధు నిలిచిపోయిందని అన్నారు. రైతుల కడుపున కాంగ్రెస్ పార్టీ మట్టి కొట్టిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభంజనంలో కాంగ్రెస్ కొట్టుకుపోవడం ఖాయమని, కాంగ్రెస్ నాయకులు గ్రహించి, బీఆర్‌ఎస్ పార్టీపై బురద జల్లేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు




శాంతినగర్‌కాలనీలో తెల్లం వెంకట్రావు రోడ్ షో

దుద్దుకూరి సాయిబాబా, దారపునేని రాంబాబు, నర్రా రాము ఆధ్వర్యంలో సాగిన ఈ రోడ్‌షోలో తాండ్ర నరసింహారావు, తాళ్లపల్లి రమేశ్, రేపాక పూర్ణ, మల్లెల లోకేశ్, కావూరి సీతామహాలక్ష్మితోపాటు నాయకులు, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 27: కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మి బీఆర్‌ఎస్‌లో చేరామని, గత తొమ్మిదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగభివృద్ధి సాధిస్తోందని మున్సిపల్ కౌన్సిలర్ వై శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. 25సంవత్సరాలకు పైగా కమ్యూనిస్టు పార్టీలో పనిచేశామని, పార్టీ పటిష్ఠతకు అలుపెరుగకుండా కృషి చేశామన్నారు. కానీ మమ్మల్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ పార్టీ పెద్దలు ఆధిపత్య ధోరణులు ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో తాము ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎప్పుడు మమ్మల్ని వేరుగా చూడలేదని, అధికార, ప్రతిపక్ష సభ్యులను సమానంగా చూసి ప్రతీ వార్డుకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేశారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలనే ఉద్దేశ్యంతో తాము పార్టీ మారామని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో సాగిస్తున్న ఈ మహాకార్యానికి తామంత అండగా నిలవాలని అనుకున్నామని అందుకే పార్టీ మారామని వివరించారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. తాము డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తులం కాదనే విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. కమ్యూనిస్టు విధానాలు నచ్చకనే పార్టీని వదిలేశామని, రాజకీయ కురుక్షేత్రంలో తామంతా కేసీఆర్, వనమా సైనికులుగా పనిచేస్తామన్నారు.